క్లుప్తంగా

30న కనుమలో గంగమ్మ జాతర

మదనపల్లె సిటీ : స్థానిక చిత్తూరు రోడ్డులోని కనుమలో గంగమ్మ జాతర ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు దేవదాయశాఖ ఈఓ రమణ తెలిపారు. రాత్రి తిరునాల సందర్భంగా రాత్రి చాందినీ బండ్లు, కీలుగుర్రాలు, బళ్లారి డ్రమ్స్, చెక్క భజనలతో రాత్రి తిరునాల అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. 31న పగలు తిరునాల, సాయంత్రం ఉట్ల తిరునాల జరుగుతుందన్నారు. శనివారం రాత్రి, ఆదివారం ఉదయం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవాలని కోరారు.

గుర్రంకొండలో కేంద్ర బలగాల కవాతు



కేంద్ర బలగాలు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

గుర్రంకొండ : గుర్రంకొండలో కేంద్రబలగాల కవాతు నిర్వహించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన పోలీస్ కవాతు తహసీల్దార్ కార్యాలయం, బజారు వీధి, బస్టాండు మీదుగా సాగింది. ఈసందర్భంగా వాల్మీకిపురం సీఐ శేఖర్ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా ఓటు వేయవచ్చన్నారు. గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకుగానూ కేంద్రబలగాలు వచ్చాయన్నారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగార్జున రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సారా విక్రేత అరెస్ట్

మదనపల్లె : అక్రమంగా సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు తాలూకా సీఐ ఎస్. శేఖర్ తెలిపారు. మండలంలోని సీటీఎం పంచాయతీ, సీటీఎం క్రాస్‌రోడ్‌లో సారా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. స్థానికంగా సారా విక్రయిస్తున్న సిరినాద కుమారుడు పవన్ (23)ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి రూ. 4000 విలువైన పది లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

రిటైర్డ్ ఎస్ఐ కృష్ణారెడ్డి మృతి



కృష్ణారెడ్డి (ఫైల్)

కురబలకోట: మండలంలోని కనసానివారిపల్లెకు చెందిన రిటైర్డ్ ఎస్ఐ నీరుగట్టి కృష్ణారెడ్డి (85) సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందాడు. మంగళవారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, గ్రామ సర్పంచ్ ఆర్కే కృష్ణారెడ్డి సంతాపం తెలిపారు. మండలంలో ఇతను తొలి ఎస్ఐగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ నగరం కొండాపూర్‌లోని ఎనిమిదవ బెటాలియన్‌లో సుదీర్ఘ కాలం ఎస్‌గా కొనసాగారు.

వాహనాల తనిఖీ

రాయచోటి టౌన్ : ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో స్పెషల్ ఆఫీసర్లు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి రాయచోటి – సుండుపల్లె మార్గంలోని ఆంజనేయస్వామి ఆలయం (చెక్ పోస్టు) వద్ద వాహనాలను ఆపి తనిఖీలు చేశారు. ప్రత్యేక అధికారి యూసూఫ్ ఆధ్వర్యంలో అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనల ప్రకారం మూడు బాటిళ్ల కన్నా ఎక్కువ మద్యం బాటిళ్లు తీసుకెళ్లడం చట్టరీత్యా నేరమని అలా ఎవరైనా తీసుకెళుతుంటే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళి

ఒంటిమిట్ట : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆదెన రామచంద్రారెడ్డి, వెంకటసుబ్బారెడ్డిల మృతదేహాలకు రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డి మంగళవారం నివాళి అర్పించారు. మండల పరిధిలోని నడింపల్లి గ్రామ సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామచంద్రారెడ్డి, వెంకటసుబ్బారెడ్డిలు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆకేపాటి మృతదేహాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేసి వారికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది బాధ్యతతో పనిచేయాలి

రాయచోటి అర్బన్ : వార్డు సచివాలయం ఉద్యోగులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ వాసుబాబు అన్నారు. మంగళవారం ఆయన మున్సిపల్ పరిధిలోని మాసాపేట, వాల్మీకి వీధి, మహబూబ్‌బాషావీధి, బోస్‌నగర్ -1 సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా సచివాలయాలల్లోని వార్డు కార్యదర్శులు, వలంటీర్ల హాజరుపట్టికలను పరిశీలించారు. కార్యదర్శులు బయోమెట్రిక్ హాజరును తప్పని సరిగా వేయాలంటూ సూచించారు.

ఇంటింటా సంక్షేమ కాంతులు

- అభివృద్ధిని చూసి ఓటెయ్యండి
- జోరుగా సాగుతున్న వైఎస్సార్ సీపీ ప్రచారం
- గ్రామగ్రామాన మంగళహారతులతో మహిళల స్వాగతం
- జగనన్నను ఆశీర్వదించాలన్న అభ్యర్థి నిసార్‌అహ్మద్



వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని మహిళను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్

మదనపల్లె : వైఎస్సార్ సీపీ పాలనలో ఇంటింటా సంక్షేమ కాంతులు వెల్లివిరిశాయని ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని రేగంటివారిపల్లె, చిలకవారిపల్లె, వంక వడ్డిపల్లె, సీటీఎం క్రాస్‌రోడ్, ఎనుములవారిపల్లె, నేతాజీకాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. సర్పంచ్‌లు బండపల్లి ఈశ్వరమ్మ, బుడ్డయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థితో పాటుగా ఎంపీపీ రెడ్డెమ్మ, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు జింకాచలపతి, నూర్‌ఆజం, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఆనందపార్థసారథి, టెలికాంబోర్డు మెంబర్ హర్షవర్ధన్‌రెడ్డి, యువ నాయకులు శశాంక్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ కరపత్రాలను ప్రజలకు అందించి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా నిసార్‌అహ్మద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ మాట్లాడుతూ..ఐదేళ్లుగా సీఎం జగన్ ఇంటింటా సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రజల అభివృద్ధే ధ్యేయంగా జగనన్న పాలన కొనసాగించారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్‌సెంటర్, బీఎంసీ తదితర కోట్ల విలువచేసే భవనాలు సమకూరాయని, ప్రజలు గ్రామాలు విడిచి వెళ్లే అవసరం లేకుండా పాలననే ప్రజల వద్దకు జగనన్న చేర్చాడన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ఠంచనుగా పెన్షన్‌లు ఒకటో తేదీ ఉదయానికి అందించడం నుంచీ, ఏ సర్టిఫికెట్ కావాలన్నా, ప్రభుత్వ సేవలు పొందాలన్నా సచివాలయంలోనే అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. కుల,మత,పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు గడప వద్దకే అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న మళ్లీ సీఎంగా వస్తేనే... ప్రతినెలా ఒకటోతేదీన ఇంటివద్దకే రూ.3వేల పెన్షన్, అమ్మ ఒడి, రైతుభరోసా, వైఎస్సార్ చేయూత, విద్యాదీవెన, వసతిదీవెన, నవరత్నాల పథకాలన్నీ అందుతాయన్నారు. ప్రజలు వీటన్నంటినీ మనస్సులో పెట్టుకుని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబు మాయమాటలు నమ్మి మోసపోకుండా ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్ సీపీని గెలిపించి, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బండపల్లి వెంకటరమణ, అక్కులప్ప, వెలుగుచంద్ర, మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, ఎన్. ఇర్ఫాన్‌ఖాన్, జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ, సోషల్‌మీడియా కన్వీనర్ కిషోర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ డిష్‌రమణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా గట్టువెంకటరమణ స్వామి రథోత్సవం



చెంబకూరులో స్వామివారి రథం ఊరేగింపు

రామసముద్రం : రామసముద్రం మండలం చెంబకూరు శ్రీగట్టు వెంకటరమణస్వామి తిరునాలలో భాగంగా మంగళవారం స్వామివారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. రథోత్సవంతో పురవీధులు భక్తులతో గోవింద నామస్మరణతో పోటెత్తింది. అలాగే అర్చకులు, కార్యనిర్వాహకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తేరులో పురవీధులలో ఊరేగించారు. భక్తులు స్వామివారి రథం లాగడానికి తండోపతండాలుగా తరలివచ్చారు. గజ్జలవారిపల్లెకు చెందిన కోవా కృష్ణమూర్తి భక్తులకు మజ్జిగ, గులాబ్‌జాం పంపిణీ చేశారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు పానకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అశేష జనం పాల్గొన్నారు.

నరసాపురంలో ముక్కంటేశ్వరస్వామి ఉత్సవాలు

మండలంలోని నరసాపురంలో వెలసిన శ్రీముక్కంటేశ్వరస్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి స్వామివారికి వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు చేశారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుందాం



ఎన్నికల ప్రచారం చేస్తున్న చింతల సాయిక్రిష్ణారెడ్డి

వాల్మీకిపురం : సంక్షేమ సారథి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని చింతల సాయిక్రిష్ణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తిరుచుట్టివీధి, జగనన్న కాలనీలో ఇంటింటికి వెళ్లి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థలతో అర్హులైన పేదలందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. మీ ఇంట్లో మంచి జరిగింటే ఓటేయాలని ముఖ్యమంత్రి అంటున్నారన్నారు. జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకే బాబు పొత్తులు.. సంక్షేమం, అభివృద్ధి సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక చంద్రబాబు ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకున్నారని విమర్శించారు. 14ఏళ్లు ముఖ్యమంత్రి, 40 ఏళ్ల రాజకీయం అనే చంద్రబాబు ఏనాడు ఒంటరిగా పోటీ చేసింది లేదన్నారు. గతంలో ప్రధాని మోదీని విమర్శించి ఇప్పుడు జగన్‌ను చూసి భయపడి బీజేపీతో పొత్తు పెట్టుకున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు కేశవ రెడ్డి, సాగుబడి ఆనంద రెడ్డి, సుధాకర, రఘు, రవి, షాహెద్, ఆనంద, ఖాదరి, రమేష్, చలపతి, రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లను టెర్రరిస్టులతో పోల్చడం దారుణం

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారరెడ్డి

వాల్మీకిపురం : ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకు విశేష సేవలందిస్తూ.. పలువురి మన్ననలు పొందుతుంటే వారిని టెర్రరిస్టులతో పోల్చడం కూటమి నేతల దుష్ట పన్నాగాలకు నిదర్శనమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వలంటీర్లను చూస్తే చంద్రబాబుతో పాటు టీడీపీ, జనసేన నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తే వలంటీర్ల కథ తేలుస్తాం అని చెదిరించడం, వలంటీర్ వ్యవస్థ వలన విపక్షాల జేబులు నిండడం లేదనే కడుపులు మండుతున్నాయన్నారు. గౌరవ వేతనంతో పని చేస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేస్తూ.. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్న వలంటీర్లను ఉగ్రవాదులు, జిహాదీలు, స్లీపర్ సెల్స్‌తో పోల్చుతూ అత్యంత అవమానకరంగా మాట్లాడడం సబబుకాదన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో టీడీపీ నేతలు హాయిగా నిద్రపోతుంటే రాష్ట్ర వ్యాప్తంగా గడప గడపకూ వెళ్లి వలంటీర్లు సేవలందించారన్నారు. కులం, మతం, ప్రాంతం చూడకుండా ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలకు సేవ చేయడం టెర్రరిజం కాదన్నారు. జన్మభూమి కమిటీల వలే కాకుండా నేరుగా వయస్సు మళ్లిన వృద్ధులకు ఇంటి దగ్గరకు వెళ్లి తలుపులుతట్టి పింఛన్ అందించడం జిహాదీ కాదన్నారు. వలంటీర్లపై అత్యంత నీచమైన వ్యాఖ్యాలు చేసిన టిడిపి, జనసేన వ్యాఖ్యాలను వెనక్కితీసుకొని, వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉపసర్పంచ్ కేశవ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌బాషా, మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి, నాయకులు శంకర్ రెడ్డి, సుధాకర, శ్యామ్, రవి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

డీవైఈఓ ఆకస్మిక తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న డీవైఈఓ శ్రీరామ్ పురుషోత్తం

పెద్దతిప్పసముద్రం : మదనపల్లి డీవైఈఓ శ్రీరామ్ పురుషోత్తం మంగళవారం స్థానిక మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రంలో విద్యార్థుల కనీస మౌలిక వసతులపై క్షుణంగా పరిశీలించారు. బయోలజీ పరీక్షకు 14 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెంటెండ్ డీవైఈఓకు వివరించారు. అనంతరం మధ్యాహ్న భోజనంలో మెనూపై ఆరా తీసి పలువురు విద్యార్థులతో ముచ్చటించారు. ఆయన వెంట ఎంఈఓ నారాయణ, ప్రిన్సిపాల్ శివ కుమారి ఉన్నారు.

పారదర్శకంగా ఎన్నికల విధులు



మాట్లాడుతున్న ఆర్వో హరిప్రసాద్

నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి హరిప్రసాద్

మదనపల్లె : ఉద్యోగులు ఎన్నికల నిబంధనలకు లోబడి విధులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం సబ్ కలెక్టరేట్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలెన్స్, ఎక్స్‌పెండిచర్ టీమ్ సభ్యులు... నిర్వర్తించాల్సిన విధులపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్వో హరిప్రసాద్ మాట్లాడుతూ.. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎన్నికల సందర్భంగా జరుగుతున్న ఉల్లంఘనలు, నగదు, మద్యం పంపిణీని గుర్తించడం, రిపోర్ట్‌చేయడం, ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమన్నారు. సీ-విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీనెంబర్, ఇతర మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని బట్టి ఎన్నికల సమయంలో అక్రమడబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టడమే మన లక్ష్యమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా, వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, అలాగే ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశంపై స్పష్టంగా తెలియజేస్తూ రసీదు అందించాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ ప్రమీల, తహసీల్దార్ రమాదేవి, బాలాజీరాజు, తాలూకా సీఐ ఎన్.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథిని ఆశీర్వదించండి

కలకడ : సంక్షేమ పథకాల సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని వాల్మీకిపురం మాజీ జెడ్పీటీసీ సభ్యులు చింతల శివానందరెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని ఎనుగొండపాళ్యెం పంచాయతీ గొళ్లపల్లె, అవులప్పగారిపల్లె, నాయునివారిపల్లె, తదితర గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి మరొక్కమారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌నాయుడు, మాజీ సర్పంచ్ కుమార్‌నాయుడు, సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్, సింగల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, కుమార్‌రెడ్డి, జీవి కిషోర్, పుల్లయ్య, బాబురెడ్డి, అంజన్‌కుమార్, వెంకట మల్లప్ప నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత అవకాశాలకు గేట్ 'వే'

– డీఆర్‌డీఓ సైంటిస్ట్ ఎస్ఎస్ రెడ్డి



మాట్లాడుతున్న డాక్టర్ ఎస్ఎస్ రెడ్డి

కురబలకోట : ఇంజినీరింగ్ విద్యార్థుల ఉజ్వల భవితకు, ఉన్నత అవకాశాలకు గేట్ ఎగ్జామ్ ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని బెంగళూరు డీఆర్‌డీఓ సైంటిస్ట్ డాక్టర్ ఎస్ఎస్ రెడ్డి అన్నారు. అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఇంజినీరింగ్ విభాగంచే కేరీర్ డెవలప్మెంట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గేట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత అగ్రశ్రేణి సంస్థల్లో ప్రవేశం పొందవచ్చన్నారు. పేరొందిన కంపెనీలలో నేరుగా ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. అంతేగాకుండా ప్రతిష్టాత్మక ఐఐఎస్‌సీ, ఐఐటీ,నిట్ వంటి సంస్థల్లో ఎంఈ, ఎంటెక్ ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చన్నారు. బార్క్, బెల్, ఐఓసీఎల్, సెయిల్, గెయిల్, ఓఎన్‌జీసీ వంటి విభాగాల్లో గేట్ స్కోర్ ఆధారంగా ఉద్యోగావకాశాలు పొందవచ్చన్నారు.

మంచిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించండి

కలికిరి : మంచి చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ ఆశీర్వదించాలని రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ అన్నారు. మండలంలోని కలికిరి గ్రామ పంచాయతీ బీ.డీ.కాలని, ఇందిరమ్మ కాలని ప్రాంతాల్లో ఆయన మంగళవారం వైఎస్సార్‌సీపీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రభుత్వం నుంచి మేలు జరిగి ఉంటేనే ఓటు వేయాలని అని అడిగే దమ్మున్న నేత సీఎం జగన్ మోహన్ రెడ్డి అని, ప్రజలకు ఇలాగే మరింత మేలు జరగాలంటే తిరిగి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో ఏర్పడ్డ అనైతిక కూటమితో ఒరిగేది ఏమీ లేదని, కేవలం అబద్ధాల హామీలతో గద్దెనెక్కాలన్న ఆరాటం తప్ప ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన టీడీపీ, జన సేన, బీజేపీలకు లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 శాతం సీట్లు కేటాయించడం, మహిళలకు రిజర్వేషన్‌లు అమలు చేసి మహిళలకు సముచిత స్థానం కల్పించిన జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకుంటేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, గంగయ్య, తస్లీమారియాజ్, బీబీ ఇస్తియాక్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్‌రెడ్డి, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ సతీష్ రెడ్డి, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్టీడి హరి, మైనార్టీ జేఏసీ వ్యవస్థాపకుడు ఎంఐ హనీఫ్ భోగేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు, మదనపల్లి.
O.E.P. No.:15/2021
O.S. No. : 326/2014
Decree Holder : B.[illegible]
జడ్జిమెంట్ Debtor : Late M. వెంకటరమణ [illegible]
నోటీసు : R-2 & R-3
R-2 : M. [illegible]
W/o Late M. వెంకటరమణ
D.No. 15-638-A, రామాలయం వీధి, [illegible], అన్నమయ్య జిల్లా.
R-3 : G. [illegible]
W/o G. రమేష్ @ [illegible] రమేష్ D/o Late వెంకటరమణ D.No. 15-638-A,
రామాలయం వీధి, [illegible], అన్నమయ్య జిల్లా.
పై దావా నందు 2వ మరియు 3వ జడ్జిమెంట్ డెబ్టర్స్ అయిన మీకు అనేకసార్లు పై కోర్టు వారి ద్వారా నోటీసులు పంపడం అయినది. మీరు వాటిని తీసుకోకుండా కాలయాపన చేసినారు. కావున సదరు కోర్టు వారు ఆదేశముల మేరకు మీకు నోటీసులను పేపరు ద్వారా ప్రకటించుచున్నాము. కావున మీరు నోటీసులను గమనించి 26/04-2024 తేదీన ఉదయం 10:30 నిమిషాలకు మీరు స్వయంగా గాని ఏజంటు ద్వారా గాని, వకీలు ద్వారా గాని కోర్టువారి ఎదుట హాజరు కాగలరు. అట్లు రానియెడల కోర్టు వారు మీ పరోక్షమున కేసును తీర్మానము చేయుదురు.
(కోర్టువారి ఉత్తర్వు మేరకు)
దేశాయ్ వెంకటరమణా రెడ్డి, B.Com., B.L.
డిక్రీ హోల్డరు తరపున, న్యాయవాది.
మదనపల్లె, సెల్ : 9346403402

చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటాం

వీఆర్ఎస్ఎస్ పాదల నరసింహులు

మదనపల్లె : వాల్మీకి, బోయలను మోసం చేసిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మదనపల్లె పర్యటనను అడ్డుకుంటామని ఏపీ వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పాదల నరసింహులు తెలిపారు. 2004 నుంచి 2014 వరకు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు.. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయలసీమ జిల్లాల్లో పర్యటిస్తూ వాల్మీకి, బోయలను గిరిజనులుగా గుర్తింపు ఇస్తామని హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ల తర్వాత ప్రొఫెసర్.సత్యపాల్ కమిషన్ వేసి అధ్యయనం చేయించారన్నారు. సత్యపాల్ కమిషన్ నివేదిక ఆధారంగా 2017 డిసెంబర్ 7న అసెంబ్లీ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టించలేకపోయారో...? చంద్రబాబే చెప్పాలన్నారు. కేంద్రానికి పంపిన తీర్మానం సిఫారసు బిల్లును రాష్ట్రానికి పంపేశారని, దానిపై చంద్రబాబు ఎందుకు స్పందించలేదన్నారు. అధికారం కోసం వాల్మీకి, బోయలకు మాటిచ్చి మోసం చేసిన చంద్రబాబు, ప్రస్తుతం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీతో మళ్లీ పొత్తు పెట్టుకోవడం రాజకీయ హైడ్రామా అన్నారు.

వర్గీకరణకు మద్దతిస్తే బాబును ఓడిస్తాం



మాట్లాడుతున్న యమలా సుదర్శనం

మదనపల్లె : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా.. టీడీపీ గెలుపు, మాదిగల గెలుపు అంటున్న చంద్రబాబుకు రాష్ట్రంలోని మాలలంతా ఏకమై, రానున్న ఎన్నికల్లో గోరీ కడతారని మాలమహానాడు జాతీయవర్కింగ్ ప్రెసిడెంట్ యమలాసుదర్శనం అన్నారు. మంగళవారం పట్టణంలోని మాలమహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబు... తమ కులస్థుల సేవలను ఎన్నికల్లో వినియోగించుకుంటూ, తమ నాయకులను వెంట తిప్పుకుంటూ, వారికే అన్యాయం చేసేట్లుగా మాట్లాడటం భావ్యం కాదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాలలు అధికంగా ఉంటే, తెలంగాణలో మాదిగలు అధికంగా ఉన్నారన్నారు. మాదిగల మీద మీకు ప్రేమ ఉంటే... రిజర్వేషన్ పెంచడం లాంటివి చేయాలే కానీ, తగుదునమ్మా అంటూ ఏళ్ల తరబడి నలుగుతున్న వివాదాన్ని రాజేయడం కాదన్నారు. వర్గీకరణ అంశం రాష్ట్ర పరిధిలోనిది కాదని, పార్లమెంటులో తేల్చాలని, సుప్రీంకోర్టు దీనిని సున్నిత అంశంగా పేర్కొంటే, స్వార్థ ప్రయోజనాలకు చంద్రబాబు దీనిని తెరపైకి తేవడం బాగోలేదన్నారు. చంద్రబాబును నమ్ముకుని అంగళ్లు, పుంగనూరు ఘటనల్లో మాల కులస్థులే ఎక్కువ మంది జైలు పాలయ్యారని, పల్లెలు, పల్లెలే జైలుకు వెళ్లాయన్నారు. వర్గీకరణ విషయం పక్కనపెట్టి మాలలు, మాదిగలకు ఇద్దరికీ సమన్యాయం చేయాలని, లేనిపక్షంలో మాలలంతా టీడీపీని ఓడిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వీరభద్రయ్య, కార్యదర్శి ఎన్.ఆర్.అశోక్, రాయలసీమ కన్వీనర్ యమలాచంద్రయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చింతపర్తి శివయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండామనోహర్, అధికార ప్రతినిధి మల్లెలమోహన్, బత్తినమోహన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే మరింత అభివృద్ధి సాధ్యం



పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, జి.వి. శ్రీనాథరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఊరహరిజనవాడ గ్రామస్తులు

కేవీపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే మరింత అభివృద్ధి సాధ్యమని పీలేరు, కేవీపల్లె మండలాల వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎంపీపల్లె పంచాయతీలోని వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంతోపాటు ఎన్నో కొత్త పథకాలు అమలు చేసి ప్రజా సంక్షేమం కోసం విశేష కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు.

60 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక :

మండలంలోని ఎంపీపల్లె పంచాయతీ ఊరహరిజనవాడకు చెందిన సుమారు 60 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. మంగళవారం పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, జి.వి. శ్రీనాథరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అందరికీ పార్టీ కండువాలతో సాదర స్వాగతం పలికారు. ఊరహరిజవాడ గ్రామస్తులు ఏళ్లతరబడి తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అయితే ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామానికి రోడ్డు వేపించారు. అంతేగాక గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించారు. పార్టీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, జెడ్పీటీసీ గజ్జెల శృతి, మండల యూత్ కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, సర్పంచ్ రత్నాకర్‌రెడ్డి, ఎంపీటీసీ ఈశ్వరయ్య, నాయకులు రెడ్డెప్పరెడ్డి, వినీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మదనపల్లె, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
SOP.No. 01/2024
పిటిషనర్లు : సి.రేవతి మరియు వగైరాలు
ప్రతివాదులు : నిల్

జనరల్ పబ్లిక్ నోటీసు

అన్నమయ్య జిల్లా, మదనపల్లె టౌను, దేవలము వీధి, డోర్ నెం:6-225-12-7 నందు కాపురము వుండు సి.రేవతి భర్త లేట్ సి.వెంకటేశ్వర ప్రసాద్,(2) సి. గాయత్రి లక్ష్మి కుమార్తె లేట్ సి.వెంకటేశ్వర ప్రసాద్,(3) సి.శ్రేయ లేట్ సి.వెంకటేశ్వర ప్రసాద్, అనువారు మొదటి పిటిషనర్ భర్త మరియు 2,3 పిటిషనర్ల తండ్రి అయిన సి.వెంకటేశ్వర ప్రసాద్ 19.11.2023వ తేదిన పిటిషన్లను తమ వారసులుగా వదిలి మరణించినారు. సదరు సి.వెంకటేశ్వర ప్రసాద్ గారు వారి జీవిత కాలం నందు చిత్తూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, మదనపల్లె బ్రాంచి నందు లాకరు కలిగియుండినారు. అతని మరణానంతరము సదరు లాకరు తెరచి అందులోగల చరాస్తులను పిటిషనర్లు పొందుటకు సక్సెషన్ సర్టిఫికేట్ (Succession Certificate) పొందుటకు పై కోర్టు నందు పై పిటిషను (SOP.No.01/2024) దాఖలు చేసియున్నారు. పై విషయమై, ఎవరికైన ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో 25.04.2024 తేది రోజున ఉదయం 10.30 నిమిషములకు పై కోర్టు నందు ప్రత్యక్షంగా గాని, వకీలు ద్వారాగానీ హాజరై తెలుపుకొనగలరు.

\\ By Order of the Court \\

ఎ. మోహన్ కుమార్, B.A.,L.B.L.,
అడ్వకేట్, మదనపల్లి

ఓటు హక్కుపై అవగాహన ఉండాలి

రైల్వేకోడూరు : విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన ఉండాలని, తల్లిదండ్రులకు కూడా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా తెలియజేయాలని తహసీల్దారు శివరాముడు తెలిపారు. మంగళవారం హెచ్ఎమ్ఎమ్ హైస్కూల్‌లో స్వీప్ యాక్టివిటీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటు విలువను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు.